బైకు ఢీకొని వ్యక్తి మృతి

బిజినేపల్లి, ఆగస్టు 26 : బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వెంకటాపూర్‌లో సోమవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు తెలకపల్లి మండలం పర్వతాపురానికి చెందిన సత్యనారాయణ(70) వెంకటాపూర్‌లో ఉన్న కూతురు వద్దకు వచ్చి తిరుగు ప్రయాణంలో బస్టాండ్ వద్దకు వస్తున్న క్రమంలో బైకు ఢీ కొన్నది. దీంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో..

తాడూరు, ఆగస్టు 26 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని పాపగల్ – సిర్సవాడ గ్రామాల మధ్య ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మండలంలోని పాపగల్‌కు చెందిన రాజు(25) పాపగల్ నుంచి సిర్సవాడకు వెళ్తుండగా రోడ్డుపక్కనే ఆగి ఉన్న బొలేరో వాహనానికి ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య శ్వేత, రెండునెలల బాబు ఉన్నాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళా అదృశ్యం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 26 : తెలకపల్లి మండలం కమ్మారెడ్డిపల్లికి చెందిన వివాహిత స్వప్న(23) అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రతిరోజూ భర్త తాగి వచ్చి కొడుతుండడంతో వేధింపులు తాళలేక ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. గ్రామపెద్దలు, పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరించినా భర్త మొగులాల్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విసుగుచెందిన స్వప్న ఇంటి నుంచి వెళ్లిపోయి ఉంటుందన్నారు. స్వప్నకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నట్లు, ఆచూకీ కనిపించక పిల్లలు తల్లడిల్లుతున్నారని, లభ్యమైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలకపల్లి ఎస్సై నరేశ్ తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- రాధాకృష్ణుల వేషధారణలో అలరించిన చిన్నారులు
- ఆయా గ్రామాల్లో ఉట్లు కొట్టిన యువకులు
- యాదవ సంఘం ఆధ్వర్యంలో పట్టణాల్లో ర్యాలీలు

నాగర్‌కర్నూల్ : శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో రథంపై ఊరేగుతున్న చిన్నారులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 26 : నాగర్‌కర్నూల్ పట్టణంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై ఉంచి బ్యాండు మేళతాళాలతో నృత్యాలు చేస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీగా ఈ దమ్మగుడి వద్దకు చేరుకున్నారు. అనంతరం రామాలయం వద్ద చిన్నారులచే ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ ఆ ధ్వర్యంలో చిన్నారులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పలు పాఠశాలల్లో, సత్యసాయి ఆలయం వద్ద శ్రీ కృష్ణుడి జన్మాష్టమి వేడుకలను జరుపుకొన్నారు. చిన్నారులను కృష్ణు డు, గోపికల వేషధారణలో చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, ఆగస్టు 26 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ప్రజలు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాలబాలికలకు కృష్ణు డు, రాధ, గోపిక వేషధారణలను వేసి ఆట పాటలతో ఉట్లు కొట్టారు. ముఖ్యంగా యాదవులు ఆరాధ్యదైవంగా భావించే శ్రీకృష్ణుని భక్తిశ్రద్ధలతో కొలి చి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్, ఆగస్టు 26 : కల్వకుర్తి పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను రాధాకృష్ణులుగా చక్కగా అలంకరించారు. సాయంత్రం ఆలయాల ఆవరణలో యాదవులతో ఉట్లు కొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 26 : మండలంలోని కల్వకోలు, సాతాపూర్, చంద్రకల్, పెద్దకొత్తపల్లి తదితర గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘాల ఆధ్వర్యంలో చిన్నారులను శ్రీకృష్ణుడి వేషధారణతో ఊరేగింపు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దకొత్తపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించి ప్రజలకు అన్నదానం చేపట్టారు. ఉట్టి కొట్టే కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు మల్లయ్య, శంకర్, కుర్మయ్య, చంద్రయ్య, కురుమూర్తి, శేఖర్, ఉన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేటటౌన్, ఆగస్టు 26 : అచ్చంపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో హరేకృష్ణ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ భగవానుడికి ఉదయం ఆలయ పూజరులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో హరేకృష్ణ సెంటర్ నిర్వాహకులు మహేశ్ ప్రభు, గోవింద్ ప్రభు, నిరంజన్, బాలరాజు, చందు, రాజశేఖర్, లక్ష్మణ్, శ్రీనివాస్, పరమేశ్వర్, మురళిమాతలు ఉన్నారు.

లింగాలలో..

లింగాల, ఆగస్టు 26 : మండల కేంద్రంతో పాటు అంబట్‌పల్లి, అప్పాయిపల్లి, ధారారం, కొత్తకుంటపల్లి, సూరాపూర్, కోమటికుంట గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. భక్తులు తమ చిన్నారులను శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో ఆలకరించి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయంలో శ్రీకృష్ణుడికి డోలరోహరణం, మంగళవారం ఉట్లు కొట్టే కార్యక్రమం ఉంటుందని అర్చకుడు రామచార్యులు తెలిపారు.

పెద్దకొత్తపల్లి : ఉట్టి కొడుతున్న యువకులు

ఘనంగా విశ్వహిందూ పరిషత్ శష్ఠాబ్ది ఉత్సవాలు

పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు పీవీ శర్మ

అచ్చంపేటటౌన్, ఆగస్టు 26 : పట్టణంలోని ఓం చౌరస్తాలో సోమవారం విశ్వహిందూ పరిషత్ శష్ఠాబ్ధి ఉత్సవాలు అచ్చంపేట ప్రఖండ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ పతాకాన్ని ఆవిష్కరించి అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చిన్నారులు చిన్ని కృష్ణ, గోపికల వేషధారణలో నృత్య ప్రదర్శనలతో అందరిని అలరించాయి. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షుడు బాల్‌నారాయణ, జిల్లా అధ్యక్షుడు సుధాకరయ్య, దామోదర్ శెట్టి, లక్ష్మీనర్సిం హ, నాగేశ్వర్ రావు, భాస్కర్, మహేశ్ చారి, పాండు రంగం, శివచంద్ర, మాతృశక్తి విభాగ్ ప్రముఖ్ హేమలత, ప్రభాకర్‌రెడ్డి, బాలాజీ, పెద్ది మురళి, సాయిలీల, నిరంజన్, సింగోటం, వెంకటేశ్, ప్రమోద్ ప్రసాద్, శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 26 : మహ్మద్ ప్రవక్తపైన అతడి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని కల్వకుర్తి ముస్లిం జేఏసీ నాయకులు అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ముస్లిం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మహారాష్ట్రకు చెందిన రామగిరి మహారాజ్ అనే పూజారి మహ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మాధవరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎజాస్, తాహెర్‌అలీ, నాయకులు సత్తార్, మసూద్, ఖాదర్, విక్కి, సోఫి ఉన్నారు.

ప్రతిరైతుకూ రుణమాఫీ చేయాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగుప్రదీప్

సమావేశంలో మాట్లాడుతున్న జోగు ప్రదీప్

తిమ్మాజిపేట, ఆగస్టు 26 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతిరైతు కూ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతిరైతుకూ రూ.2లక్షల రుణమాఫీకి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో వానకాలం ప్రారంభంలోనే కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడిసాయం అందించేవారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి వస్తున్నా రైతుబంధు ఇవ్వడం లేదన్నారు. రైతు ప్రభుత్వం అంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, రాములు, యాదయ్య, గోపాల్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో లేగదూడలు మృతి

ఊర్కొండ, ఆగస్టు 26 : కుక్కలదాడిలో రెండు లేడదూడలు మృతి చెందిన ఘటన మండలంలోని బొమ్మరాజుపల్లిలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన బొమ్మసాని మధుసూదన్ యాదవ్‌కు చెందిన 13మేకలను శనివారం రాత్రి గుర్తు తెలియని జంతువు చంపడంతో ఆదివారం రాత్రి రైతు తన పనులు ముగించుకోని 8 గంటలకు పొలంలోని ఆవుల షెడ్డు వద్దకు వెళ్లే సరికి అప్పటికే రెండు లేగదూడలను కుక్కలు చంపి వెళ్లాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిపై ఫారెస్టు అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు పేర్కొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వనపట్ల బాలయ్య

దీర్ఘకావ్యం ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్, ఆగస్టు 26 : కవి వనపట్ల సుబ్బయ్య రచించిన అసిపె దీర్ఘకావ్యాన్ని సోమవారం మండలంలోని వనపట్ల గ్రామంలో వనపట్ల బాలయ్య ఆవిష్కరించారు. (అసిపె మంగళి పొది, క్షవరం పెట్టె) దీర్ఘకావ్యంలో మంగళి వృత్తి గురించి రాసిన సమగ్రకావ్యం. క్షవరం, వాయిద్యం, వైద్యం, మంత్రసానిగా వివిధ సేవలందించిన మంగళ్ల సాదకబాదకాలను ఏకరువు పెడుతూ, సమాజంలో వారు చేసిన అనేక సేవలను వివరించే కావ్యం. ఒక వృత్తి జీవితాన్ని, ఎదుర్కొన్న సంక్షోభ పరిస్థితులను ఒకే కవితలో వ్యక్తపరచడం గొప్పగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. మంగళ్ల ఆత్మగౌరవాన్ని సంస్కృతిని ప్రతిధ్వనిస్తూ, కులవృత్తి జీవన చరిత్రను కవిత్వంగా రాయడం, వివిధ కోణాల్లోంచి వివిధ ఉద్యమాల్లో మంగలి వారి పాత్రను, నాదస్వర సంగీత ప్రాశస్త్యాన్ని సమగ్రంగా కవిత రాయడమే కాకుండా తరతరాలుగా హక్కులుగా రావాల్సిన వాటాలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలను రాయడం అభినందనీయమన్నారు. అసిపె దీర్ఘకావ్యాన్ని వనపట్ల బాలయ్యకు అంకితమిచ్చారని రచయిత సుబ్బయ్య తెలిపారు. కార్యక్రమంలో మోహన్, మన్యపురెడ్డి, రమేశ్‌బాబు, వహీద్‌ఖాన్, కాశన్న, దినకర్, సుబ్బయ్య, చిన్నకృష్ణ, నర్సింహ, సుధాకర్, బాలపీరు, శ్రీనివాసులు, సిద్దూ, రేణుక పాల్గొన్నారు.

బస్సుసౌకర్యం కల్పించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో బస్టాండ్‌లో నిరసన

నాగర్‌కర్నూల్, ఆగస్టు 26 : నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలకు సరైన బస్సుసౌకర్యం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బస్టాండ్‌లో నిరసన చేపట్టారు. బస్సుల సంఖ్యను పెంచాలని, ప్రతిగ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినప్పటికీ సరైనబస్సులు లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, గీతా, రామయ్య, కార్యకర్తలు లింగం, వెంకటేశ్, క్రాంతి ఉన్నారు.

పత్రిక ప్రకటన

తప్పిపోయిన ఇంటి లింక్ డాక్యుమెంట్ల కొరకు

తేది: 27-08-2024.

ఇందుమూలముగా నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా యం.డి. ఒమెర్ తండ్రి మహ్మద్ జహంగీర్, వయస్సు 37 సం॥లు, వృత్తి: వ్యాపారము, ప్రస్తుత నివాసము ఇంటి నెం. 21-16/1, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా వారి ఇంటి యొక్క లింక్ డాక్యుమెంట్లు పోయినవి. ఇంటి నెం.21-57 (క్రొల్బబడిన ఇల్లు అనగా ఓవెస్ ష్లాట్), విస్తీర్ణము 85 చ.గ., నివాసము కల్వకుర్తి టౌన్ & మున్సిపాలిటి ఈ ఇంటికి సంబంధించి లింక్ డాక్యుమెంట్లను తేది. 20-06-2024 నాడు బ్యాంక్ దగ్గరకు లోన్ కొరకు వెళ్ళినప్పుడు అక్కడ పోయినవి. డాక్యుమెంట్స్ నెం.8273/2008, 7244/2012 మరియు 3857/2013, ఇట్టి డాక్యుమెంట్స్ ఎవరికైన దొరికినచో ఓనరు యం.డి. ఒమెర్ తండ్రి మహ్మద్ జహంగీర్‌కు ఇవ్వగలరు. ఇతని యొక్క మొబైల్ నెం. 8309926654 కు సంప్రదించి ఇవ్వగలరు. వారికి 2,000/- (అక్షరాల రెండు వేల రూపాయలు) పారితోషికం ఇవ్వబడును. మరియు మా యొక్క అడ్వకేట్‌కు ఆఫీస్ యందు ఇవ్వగలరు. అడ్వకేట్ మొబైల్ నెం. 9440839380.

యస్.జయంత్ కుమార్ అడ్వకేట్.
అబ్దుల్‌ఖాదర్ బిల్డింగ్, అపోజిట్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా,
సెల్ నెం.9440839380/9030923048.

28న ఇంటర్ స్పాట్ కౌన్సెలింగ్

లింగాల, ఆగస్టు 26 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ మొదటి సం వత్సరం ప్రవేశానికి ఈనెల 28న స్పా ట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ గ్రూపులో 7, బీపీసీలో 1 సీటు ఖాళీ ఉన్నట్లు ఆ యన తెలిపారు. టీసీ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపిలు, పాస్‌ఫోటో సైజు ఫోటోలు తీసుకొని సకాలంలో కళాశాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

వెల్దండ, ఆగస్టు 26 : మండలంలోని అంతిరెడ్డిపల్లి, రాచూర్ తదితర గ్రామాల్లో సోమవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమ, వేపాకులతో శోభాయమానంగా అలంకరించిన బోనం కుండలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, శివ సత్తుల పూనకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక పోచమ్మ, ఇదమ్మ ఆలయాల్లో బోనాలు, నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్తులు ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఆగస్టు 26 : మండలంలోని అమ్మపల్లి, ఆవంచ గ్రామాల్లో సోమవారం బోనాల పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆఖరి శ్రావణ సోమవారం సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామాల్లో బొడ్రాయికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం పోచమ్మ ఆలయం వద్దకు వెళ్లారు. ఆటా పాటలు, బొడ్డెమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి బోనాలను, కానుకలను సమర్పించారు. తమ కుటుంబాన్ని, గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని ప్రార్థించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

లింగాలలో..

లింగాల, ఆగస్టు 26 : మండల కేంద్రంలో సోమవారం బోనాల పండుగను ఘనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రధాన విధుల గుండా ర్యాలీగా వెళ్లి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.

ఊర్కొండపేట మండలంలో..

ఊర్కొండ, ఆగస్టు 26 : మండలంలోని మాధారం, జగబోయిన్‌పల్లి గ్రామాల్లో సోమవారం పోచమ్మ బోనాల పండుగను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకొన్నారు. అదేవిధంగా రేవల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన మైసమ్మ బోనాల పండుగకు ముఖ్య అతిథిగా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ శాంతకుమారి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం సొంత నిధులతో మైసమ్మ ఆలయాన్ని నిర్మించిన బీఆర్ఎస్ నాయకుడు సాంబశివుడుని గ్రామస్తులు సన్మానించారు.

ఊర్కొండ : మాధారంలో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

తిమ్మాజిపేట : అమ్మపల్లిలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

లింగాల : బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు

వెల్దండ : అంతిరెడ్డిపల్లిలో బోనాలతో మహిళలు

వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తి, ఆగస్టు 26 : రెడ్డి సామాజిక వర్గాన్ని, రెడ్డి మహిళలను దూషిస్తూ, కించపరుస్తూ, నీచంగా ఫేస్‌బుక్‌లో పోస్టులు పెడుతున్న కానాపురం శరత్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డికి వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. నాగర్‌కర్నూల్‌కు చెందిన శరత్‌బాబు పెడుతున్న అసభ్య పోస్టులతో సామాజికంగా ఉద్రిక్తతలు నెలకొనే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి నాయకులు శేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, ఆగస్టు 26 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త పెరుమాళ్ల కృష్ణకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన పెరుమాళ్ల కృష్ణ బైక్‌పై వెళ్తు ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఉప్పల వెంకటేశ్ ఫోన్‌లో బాధితుడితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందిస్తానని తెలిపి సోమవారం ఉప్పల వెంకటేశ్ సైన్యం సభ్యులతో అందజేయించాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు గణేశ్, యూత్ వింగ్ అధ్యక్షుడు కిశోర్, నాయకులు రామకృష్ణ, శేఖర్‌గౌడ్, నాగరాజు, గణేశ్, పాండు, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE

★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794